మేనమామలా నాకు పెండ్లి చేసినవ్

పుట్ట మధూకర్‌తో కోమలత దంపతులు

- నీ దీవెనలతో మేం చల్లగా ఉన్నాం
- పుట్ట మధూకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన దంపతులు

ముత్తారం, జూన్ 1: 'నాకు తల్లిదండ్రులు లేకపోయినా మేనమామలా ముందుండి పెండ్లి చేసినవ్.. నీ దీవెనలతో మేము పిల్లా పాపలతో చల్లగా ఉన్నాం' అంటూ పండుల కోమలత, దేవేందర్ దంపతులు పుట్ట మధూ కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మైదబండలో ఆదివారం పలు కార్యక్రమా లకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కోమలత దంపతులు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. 2018లో పుట్ట మధూకర్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మంథనిలో పేదిం టి ఆడబిడ్డలకు సంప్రదాయ పద్ధతిలో సామూహిక వివాహాలు జరిపించారు. అందులో కోమలత-దేవేందర్ వివాహం కూడా జరిగింది. మైదంబండకు ఎమ్మెల్యే పుట్ట మధు రావడంతో ఆయనను కలిశారు. ఆనాడు మేనమామలా అండగా నిలిచి పెండ్లి జరిపించాడని, తన కుటుంబం ఈనాడు ఎంతో సంతోషంగా ఉందని పుట్ట మధూకర్ చల్లని దీవెనలు మాపై ఎల్లప్పుడు ఉండాలని ఆశీర్వాదం తీసుకున్నారు. తనలాంటి పేదింటి ఆడపిల్లల పెండ్లి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, నాయకులు నాంసాని సమ్మయ్య, బియ్యని రాజు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు మృతి టీబీజీకేఎస్‌కు తీరని లోటు

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి, జూన్ 1: సింగరేణిలో టీబీజీకేఎస్ బలోపేతానికి ఉప్పుల వెంకటేశ్వర్లు చేసిన కృషి మరువలేనిదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సెంటినరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాలులో ఆదివారం వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి నిర్వహించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులతో కలిసి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని మంచి సింగరేణి ఉద్యోగిగా అధికారులు, కార్మికుల మన్ననలు పొందిన వ్యక్తి వెంకటేశ్వర్లు అని కొనియాడారు. బొగ్గు ఉత్పత్తిలో భాగంగా విధుల నిర్వహణలో గత ఏడాది ఓసీపీ-2లో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి, యూనియన్‌కు తీరని లోటన్నారు. టీబీజీకేఎస్ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 పిట్ సెక్రెటరీగా వెంకటేశ్వర్లు కార్మికుల హక్కుల సాధనలో క్రియాశీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌతం శంకరయ్య, పూదరి సత్యనారాయణ, శెంకేసి రవీందర్, ఆసం తిరుపతి, జవహర్ పాల్గొన్నారు.

ముత్తారం, జూన్ 1: మైదబండకు చెందిన బియ్యని లింగయ్య ఇటీవల మరణించగ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బాధిత కుటంబాన్ని పరామర్శించారు. లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు, నాయకులు నాంసాని సమ్మయ్య, బియ్యని రాజు, కార్యకర్తలు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

రైతుకు మద్దతుగా నిలిచిన ఉష

ఓదెల, జూన్ 1: గుండ్లపల్లిలో రైతుల మధ్య భూసమస్య తలెత్తింది. గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు మల్లారెడ్డి దౌర్జన్యం చేస్తుండగా బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష రైతు ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా నిలిచారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. భూవివాదంలో కాంగ్రెస్ నాయకుడు ఒకరికి వత్తాసు పలుకుతూ భయభ్రాంతులకు గురి చేస్తుండడంతో రైతు తనను సంప్రదించాడని తెలిపారు. రైతును రామగుండం సీపీ వద్దకు తీసుకువెళ్లి బాసటగా నిలిచినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని ఆరోపించారు. దౌర్జన్యాలకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకో బోమని హెచ్చరించారు. పోలీసులు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ న్యాయం వైపు ఉండాలని కోరారు. అధికార పార్టీకి తొత్తుగా మారితే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

యథేచ్ఛగా కబ్జాలు...అక్రమ నిర్మాణాలు..?

కోల్‌సిటీ, జూన్ 1:రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు చూసుకొని నగరంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా..అధికారులు ప్రేక్షక పాత్రలో చూస్తూ ఉండిపోతున్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఇటీవల రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా నిర్మాణాలు ఒక్కొక్కటిగా వెలుస్తున్నా పట్టించుకునే దిక్కు లేదు. అదే సామాన్య ప్రజలు చిన్నపాటి జీవనోపాధి కోసం షెట్టర్ నిర్మించుకుంటే ఆగమేఘాల మీద రామగుండం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు బుల్డోజర్‌తో వచ్చి అప్పటికప్పుడే కూల్చివేసి వెళ్తుంటారు. మరి అదే నగర నడిబొడ్డు నిర్మాణాలు వెలుస్తున్నా పల్లెత్తు మాట కూడా అనకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది. ఇటీవల కాలంగా నగర పాలక సంస్థ పరిధిలో పలు చోట్ల కార్పొరేషన్ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నా... అందులో పారదర్శకత పాటించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక క్యాంపు కార్యాలయానికి వెళ్లే మూలమలుపు వద్ద వెలిసిన దుకాణాలను రెండు రోజుల క్రితం తొలగించారు. అదే దారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ప్రధాన రహదారి ఆనుకొని అక్రమ నిర్మాణాలు వెలిసినా ఎందుకు తొలగించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కళాశాల ముఖ ద్వారం పక్కనే చూస్తుండగానే ప్రైవేటు వ్యక్తులు మరో నిర్మాణం చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే స్థలంలో అనుమతి లేని నిర్మాణం చేపట్టగా, అధికారులు కూల్చివేశారు. మరిప్పుడు అదే కూల్చివేసిన భవనం నిర్మాణం పూర్తి చేశారు. పక్కనే మరో గది కూడా నిర్మించారు. అధికారులు మాత్రం ఎందుకో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఆ భవనం ఎదుటే చాలా మంది విద్యార్థులు, మహిళలు ఆర్టీసీ బస్సు కోసం పడిగాపులు కాస్తుంటారు. ప్రతి రోజూ మంథని, భూపాలపల్లి, బేగంపేట, యైటింక్లయిన్ కాలనీ ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులు, మహిళలు, వృద్ధులు బస్సు కోసం అక్కడే ఉన్న చెట్టు కింద వేచిచూస్తుంటారు. ఐతే అక్రమంగా నిర్మించిన స్థలంలో కూల్చివేసి బస్టాప్ నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా రాజేశ్ థియేటర్ నుంచి మొదలుకొని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ వరకు పుట్‌పాత్ మళ్లీ ఆక్రమణలకు గురవుతున్నది. చౌరస్తా ప్రాంతంలో యథావిధిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. నగర పాలక సంస్థ అధికారులు అక్కడ ఏలాంటి అనుమతులు లేవని చెబుతున్నా వాటి విషయంలో ఎందుకో మౌనం పాటిస్తున్నారు. ఒకవైపు అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తుంటే..మరోవైపు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెలుస్తుంటే.. ఇక పారదర్శకత ఎక్కడ ఉందని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు

నేడు రాష్ట్ర అవతరణ వేడుకలు

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష
- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూన్ 1(నమస్తే తెలంగాణ): రాష్ట్ర అవతరణ వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డీ వేణు, పెద్దపల్లి జోన్ డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి కృష్ణ, ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఆదివారం పరిశీలించారు. ఏర్పాట్ల గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. ఉదయం 9.50 గంటలకు గౌరవ వందనం, 9.51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 10 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ గీతాలపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 10.11 నుంచి 10.15 వరకు పోలీస్ పరేడ్ ఉంటుంది. అనంతరం ముఖ్య అతిథి నేరెళ్ల శారద సందేశం అందిస్తారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అధికారులంతా పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేశారు.

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

4న కొత్తగూడెంలో టీబీజీకేఎస్ దీక్ష

- కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి
- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, మే 1: సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట టీబీజీకేఎస్ దీక్ష చేపడుతున్నట్లు యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఆయన విలేకరులోత మాట్లాడారు. దేశానికి వెలుగులు అందిస్తున్న గని కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నిపుణులైన వైద్యులు లేక నామమాత్రపు వైద్యంతో ప్రాణాల మీదకు వచ్చాక సూపర్ స్పెషాలిటీ దవాఖానకు తరలిస్తున్నట్లు ఆరోపించారు. దవాఖానలో మెరుగైన వైద్యం అందించాలని అనేకసార్లు యాజమాన్యానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతోనే దీక్షకు దిగినట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం వెంటనే మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రకాల జబ్బులకు ప్రత్యేక వైద్యులను నియమించాలన్నారు. ప్రతీ రీజియన్ దవాఖానలో కాత్ ల్యాబ్ ఏర్పాటు, అందుబాటులో అన్నిరకాల మందులు, పూర్తిగా దవాఖానలో శాశ్వత ఉద్యోగులే ఉండాలని, యుద్ధ ప్రతిపాదికన సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం, సీపీఆర్ఎంఎస్ కార్డు కలిగిన రిటైర్డు ఉద్యోగులకు వారు కావాల్సిన దవాఖానలో వైద్యం, తదితర డిమాండ్‌లతో చేపడుతున్న దీక్షను కార్మికవర్గం విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్, వెంకటేశ్, సంపత్‌రెడ్డి, చెలుకపల్లి శ్రీనివాస్, రాజేశం, జోసఫ్, రవి, రెహ్మాన్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జీఎం

గోదావరిఖని : ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

గోదావరిఖని, జూన్ 1: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకని సోమవారం సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకల ఏర్పాట్లను ఆదివారం ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు.పుడ్‌కోర్ట్ స్టాల్స్, కళాకారుల ధూంధాం, కనులవిందు చేసే తెలంగాణ కల్చరల్ షో, జబర్దస్త్ కళాకారుల ప్రదర్శన విజయవంతంపై అధికారులతో మాట్లాడారు. వేడువిజయవంతంకు కృషి చేయాలన్నారు. యూనియన్ ప్రతినిధులు, యాజమాన్యం వేడుకలు కన్నుల పండువగా జరుపాలన్నారు.

ఆవిర్భావ ఏర్పాట్ల పరిశీలన

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 1 : ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను ఎస్‌వోటు జీఎం ఎం రాముడు పరిశీలించారు. ఆదివారం సీఈఆర్ క్లబ్‌లో జరుగనున్న ప్రధాన వేడుకల ఏర్పాట్లను ఏరియా అధికారుల తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్న వేడుకల్లో ముఖ్యఅతిథిగా జీఎం బండి వెంక టయ్య హాజరవుతారని పేర్కొన్నారు. ఉత్తమ ఉద్యోగులతోపాటు సేవా సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించనున్నారు. అనం తరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయ ని తెలిపారు. వేడుకల్లో పాల్గొనే కార్మికులు, కార్మిక కుటుంబాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట డీజీఎం (ప) అనిల్ కుమార్, వర్క్‌షాప్ ఇన్‌చార్జి సతీశ్ చక్రవర్తి, సివిల్ జేఈ రాధాకృష్ణ, బుద్ధార్థి బాబు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులతో అధిక లాభాలు

పెద్దపల్లి రూరల్, జూన్ 1: రైతులు వ్యవసాయ సాగు విదానాల్లో ఆధునిక సాగుపద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులతో కూడిన లాభాలుంటాయని రామగిరి కేవీకే, హైదరాబాద్(ఐసిఏఆర్) శాస్త్రవేత్తలు అన్నారు. పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు, కనగర్తి గ్రామాల్లో ఆదివారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ముందస్తుగా వానకాలం సీజన్ పంటల సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌కు సిద్ధంగా ఉండాలని అన్నారు. పంటల సాగుకు పంటచేలను దుక్కి చేసుకుని సరైన వంగడాలను ఎంపిక చుసుకోవాలన్నారు. విత్తనాలకు అధీకృత ఢీలర్‌ల వద్దనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదులను తీసుకోవాలని సూచించారు. రశీదులను పంట లు చేతి కందేవరకు భద్రపరుచుకోవాలన్నారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడడంద్వారా నేల సారాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ చింతపండుసంపత్, రామగిరి కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న, డాక్టర్ కిరణ్, నరేష్, హైదరాబాద్ ఐసిఏఆర్ ప్రదాన శాస్త్రవేత్తలు డాక్టర్‌ముత్తుకుమార్, డాక్టర్ యోగేష్, డాక్టర్ పాల్ యాదవ్, మండల వయవసాయశాఖ అధికారిణి కాంతాల అలివేణి, ఏఈవో పూర్ణచందర్, డైరెక్టర్ గండు వెంకటేశం తదితరులు, రైతులు పాల్గొన్నారు.

గుంపులలో చెక్ పోస్ట్ ఏర్పాటు

చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు

ఓదెల, జూన్ 1: బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పొత్కపల్లి పోలీసులు పెద్దపల్లి- కరీంనగర్ జిల్లాల సరిహద్దు గ్రామం గుంపులలో చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎస్ఐ దీకొండ రమేశ్ పేర్కొన్నారు. ఇక్కడ వచ్చి పోయే వాహనాలతో పాటు అనుమానితులను పోలీసులు తనిఖీ చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్మారం, జూన్1: 2025-26 విద్యా సంవత్సరానికి గాను ధర్మారం ఎస్టీ మినీ బాలికల గురుకుల విద్యాలయం (ఆంగ్ల మాధ్యమం)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి గిరిజన బాలికల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ వరంగల్,కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి డీఎస్ వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకటో తరగతిలో 30, 2లో5, 3లో 6, 4లో5, 5లో5 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు.ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 6లోగా స్థానిక గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

పేకాట స్థావరంపై దాడి

రామగిరి, జూన్ 1: బేగంపేట వద్ద పేకాట స్థావరంపై రామగిరి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఎస్ఐ చంద్రకుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.2310 నగదు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

కొమురయ్య(ఫైల్)

సుల్తానాబాద్ రూరల్, జూన్1: కనుకుల గ్రామంలో కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కను కులలో నివాసం ఉంటున్న తాళ్లపల్లి కొమురయ్య (85) ఆదివారం రామునిపల్లి రోడ్డులో ఉన్న తన ఇంటి నుంచి కనుకుల బస్టాండ్ వైపు వస్తున్న క్రమంలో రామునిపల్లి నుంచి వస్తున్న కారు వృద్ధుడిని ఢీకోంది. ఈ సంఘటనలో కొమురయ్య అక్కడికి అక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టర్ నిమిత్తం మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి

ధర్మారం,జూన్1:2025-26 విద్యా సంవత్సరానికి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంఈవో పోతు ప్రభాకర్ తెలిపారు. మండలానికి సరిపడా పుస్తకాలు వచ్చినట్లు ఆయన వివరించారు. పీఎస్,యూపీఎస్,జడ్పీ పాఠశాలల్లో 1నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు ఎమ్మార్సీస్ నుంచి పంపిణీ చేశామని వివరించారు. పాఠశాల పునః ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించడానికి పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

సుల్తానాబాద్‌రూరల్,జూన్ 1: మండలలోని రేగడి మద్దికుంటలో విద్యుత్ షాక్‌తో బర్రె మృతి చెందింది. గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటేశ్ అనే రైతుకు చెందిన బర్రె రోజువారీగానే పశువుల పాక వద్ద ఉండగా, విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న వైరుకు కరెంట్ సరఫరా అయింది. పాడిపశువు కోమ్ములు వైరులో ఇరుకుని విద్యుత్ షాక్‌కు గురై తెల్లవారు జామున మృతి చెందింది. రైతు ఆదివారం ఉదయం వెళ్లి చూస్తే సరికి మృతి చెంది కనిపించింది. దగ్గరకు వెళ్లి తాకా విద్యుత్ షాక్ రావడంతో వెంటనే ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం అందించారు. అధికారులు కరెంట్ సరఫరా నిలిపి వేశారు. అనంతరం బర్రె ధర దాదాపుగా రూ. 60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం నుంచి , ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.

ఆర్జీ-2 ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

నర్సింహరావు

బుర్ర రమేశ్

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 1 : తెలంగాణ ఆవిర్భావ వేడు కలను పురస్కరించుకుని ఆర్జీ-2 సింగరేణి యాజమాన్యం ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసింది. ఇందులో ఉత్తమ అధికారిగా ఏరి యా ఇంజినీర్ నర్సింహారావును ఎంపిక చేసింది. కొత్తగూడెంలో జరుగనున్న ప్రధాన వేడుకల్లో సీఅండ్ఎండీ బలరాం సన్మానించనున్నారు. ఉత్తమ ఉద్యోగిగా ఓసీపీ-3 సీహెచ్‌పీలో ఫిట్టర్‌గా పని చేస్తున్న బుర్ర రమేశ్‌ను ఎంపిక చేశారు. సీఈఆర్ క్లబ్‌లో జరుగనున్న ఏరియా వేడుకల్లో జీఎం బండి వెంకటయ్య రమేశ్‌ను సన్మానించనున్నారు.

ఆర్జీ-3, ఏపీఏ ఉత్తమ ఉద్యోగులు వీరే

అశోక్

షరీఫ్

శ్రీనివాస్

వెంకటేశ్

రామగిరి, జూన్ 1: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు జీఎం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెంలో జరిగే కేంద్ర వేడుకల్లో ఓసీపీ-2 నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్ వేముల అశోక్, ఏఎల్‌పీ నుంచి ఎస్‌కే హుస్సేన్ షరీఫ్ ఎంపికయ్యారని వెల్లడించారు. కొత్తగూడెంలో జరిగే వేడుకల్లో వీరిని సీఎండీ సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఏరియా స్థాయిలో ఓసీపీ-1 నుంచి ఈపీ ఆపరేటర్ తాటికొండ శ్రీనివాస్, ఏఎల్‌పీ నంచి మల్టీ జాబ్ వర్కర్ వెంకటేశం ఎంపికైనట్లు తెలిపారు. వీరిని స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో జరిగే వేడుకల్లో సన్మానించనున్నట్లు తెలిపారు.

కమిషనరేట్ అధికారులకు సేవా పతకాలు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 1: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇద్దరికి ఉత్తమ సేవా పథకాలు, ఏడుగురు అధికారులకు సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో ఉత్తమ సేవా పతకంలో ఆర్ఎస్ఐ ఆర్ శ్రీహరి, ఏఆర్ ఎస్ఐ ప్రకాశ్, సేవా పతకాల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ బీ శ్రీనివాస రావు, ఎస్ఐ పీ సహదేవ్‌సింగ్, ఏఎస్ఐ వీ మల్లేశం, బెల్లంపల్లి సీఏఆర్ ఏసీపీ సీహెచ్ ప్రతాప్, గోదావరిఖని టూటౌన్ ఏఎస్ఐ ఎస్ సుధాకర్, వన్‌టౌన్ హెడ్‌కానిస్టేబుల్ ఎం సత్య ఉన్నారు.

ఆర్జీ-3లో వంద శాతం బొగ్గు ఉత్పత్తి

- జీఎం కొలిపాక నాగేశ్వరరావు వెల్లడి

రామగిరి, జూన్ 1: సింగరేణి ఆర్జీ-3 ఏరియా మే నెలలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆర్జీ-3, ఏపీఏ ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 5.76 టన్నులు వెలికితీసి వంద శాతం బొగ్గు ఉత్పత్తితోపాటు నిర్దేశించిన 43 లక్షల క్యూబిక్ మీటర్ల వెలికితీత లక్ష్యానికి 30.33 లక్షల క్యూబిక్ మీటర్లు (71శాతం) వెలికితీసినట్లు వివరించారు. అదే విధంగా 6.20లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు. ఓసీపీ-1లో 3.0లక్షల టన్నుల లక్ష్యానికి 2.68 లక్షల టన్నులతో 89 శాతం, ఓసీపీ-2లో 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి 3.07 లక్షల టన్నులతో 112 శాతం బొగ్గు ఉత్పత్తి తీసినట్లు తెలిపారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు మేలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి 0.13 లక్షల టన్నులతో 85 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో పని చేస్తూ ఆర్జీ-3 ఏరియాను ముందంజలో నిలపాలని కోరారు.

నేత్రదానం మహాపుణ్యకార్యం

అభినందనపత్రంఅందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కమాన్‌పూర్, జూన్ 1: నేత్ర దానం మహాపుణ్యకార్యం అని కమాన్‌పూర్ లయన్‌క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. రొంపికుంటలో పారిశుద్ధ్య కార్మకుడిగా పనిచేసే పులిపాక మొండయ్యి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన నేత్రాలను కుటుంబసభ్యులు సదాశయ ఫౌండేషన్‌కు కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ద్వారా అందజేశారు. ఈ మేరకు ఆదివారం నేత్రదాత సంస్మరణసభ ఏర్పాటు చేసి కుటుంబసభ్యులకు అభినందన పత్రం అందజేశారు. 50 కిలోల బియ్యం, రూ. వెయ్యి నగదు సాయంగా అందజేశారు. కార్యక్రమంలో నల్లవెల్లి శంకర్, అనవేని లక్ష్మి రాజం, మాజీ సర్పంచ్ కుందారపు రాజన్న, సీహెచ్ లింగమూర్తి, కేఎస్ వాసు పాల్గొన్నారు